

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

02 జనవరి 2026 పేజీలు : 08


## మంత్రి ఆనంను కలిసిన కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు సంతపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం కలుసుకొని పుష్పగుచ్ఛంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ భూమి కబ్జా

## రెవెన్యూ బోర్డు పీకేసిన కబ్జాదారు






**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :**

మండలంలోని ఈదూరు రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిపై అక్రమ కబ్జా ఘటన వెలుగులోకి వచ్చింది. 43వ సర్వే నంబర్‌కు చెందిన 1 ఎకరా 35 సెంటుల ప్రభుత్వ భూమిని ఓ భూస్వామి అక్రమంగా ఆక్రమించినట్లు అధికారులు గుర్తించారు. మొదటగా ఈ అక్రమ కబ్జాను గమనించిన స్థానిక యువకులు పీజీఆర్ఎస్‌లో అర్జీ సమర్పించారు. అర్జీ ఆధారంగా రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి, కబ్జాదారులకు నోటీసులు జారీ చేశారు. నోటీసులకు కబ్జాదారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో అధికారులు పూర్వపరాలను పరిశీలించారు. భూమి పూర్తిగా ప్రభుత్వానికి చెందినదేనని నిర్ధారించారు. అనంతరం అక్కడ ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ.. ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేశారు. బోర్డులను పీకినా, లేదా చింపినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఫ్లెక్సీల ద్వారా అధికారులు హెచ్చరించారు. అయినప్పటికీ కబ్జాదారుడు హెచ్చరికలను లెక్కచేయకుండా రాత్రికి రాత్రే ఫ్లెక్సీ బోర్డును పీకేసి ధ్వంసం చేసినట్లు సమాచారం. భూమి విలువ సుమారు 2 కోట్ల రూపాయలు ఉండటంతో, కబ్జాదారుడు భూమిని అమ్మకానికి పెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే భూమి ప్రభుత్వానికి చెందిందని విషయం తెలుసుకున్న

-మిగతా 2లో

# పులి సంచారం..

- భయాందోళనలో జనం
- రోడ్డు దాటుతుండగా గుర్తించిన వాహనదారులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :**

మండలంలోని కొండకింద గ్రామాల్లో పెద్దపులి సంచారం యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. గత కొద్ది రోజులుగా ఉదయగిరి-బండగానిపల్లి ఘాటోడ్డు, దుర్గం, జీ.చెరువుపల్లి అటవీ ప్రాంతాల్లో పులి సంచారంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్న విషయం విదితమే. అయితే తాజాగా గురువారం రాత్రి 7 గంటల సమయంలో కుర్రపల్లి-కృష్ణాపురం రహదారిలో అన్నంపల్లి గ్రామ సమీపాన జువ్విమాను బాడవవద్ద పులి రోడ్డు దాటడాన్ని కృష్ణారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేవసాని శ్రీనివాసులరెడ్డి, మరి కొంత మంది వాహనదారులు గుర్తించారు. పులి శకునాలపల్లి అటవీ ప్రాంతం నుంచి బండగానిపల్లి అటవీ ప్రాంతానికి వెళుతోందని, రోడ్డు దాటుతున్న పులిని చూసి భయాందోళనకు గురై కొంత సమయం అక్కడే ఉండి.. అనంతరం సమూహంగా వెళ్దామని వాహనదారులు

మిగతా 2



### రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను

## విడుదల చేసిన మంత్రి ఆనం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, ఫ్లెక్సీలు, కరపత్రాలను గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విడుదల చేశారు. రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ బి.చందర్ ఆధ్వర్యంలో మంత్రి వాటిని విడుదల చేశారు. జిల్లావ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించనున్నారు. అందులో భాగంగా అవగాహన సదస్సులు, వాహనాలతో ర్యాలీలు నిర్వహించనున్నారు. రోడ్డు భద్రత పట్ల, ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన జాగ్రత్తల గురించి రవాణా అధికారులు.. వాహనాల యజమానులు, డ్రైవర్లు, ప్రజలకు అవగాహన

-మిగతా 2లో

### సేవా కార్యక్రమాలతో కొత్త ఏడాదికి

## శ్రీకారం చుట్టిన సోమిరెడ్డి





**వెంకటాచలం,మేజర్‌న్యూస్ :**

నూతన సంవత్సరాన్ని సేవా కార్యక్రమాలతో ప్రారంభించిన సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వెంకటాచలంలోని సెయింట్ జూడ్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ శరణాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తన మనుమడు రణదేవ్‌తో పాటు టీడీపీ నాయకులతో కలిసి అక్కడి పిల్లలు, పెద్దలను కలుసుకున్నారు. సుమారు 40 ఏళ్లుగా చర్చి ఆధ్వర్యంలో అనాథ శరణాలయం నిర్వహించబడటం అభినందనీయమని సోమిరెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం అక్కడ పిల్లలు, పెద్దలు కలిపి

-మిగతా 2లో

# దూదేకుల యూత్ అధ్యక్షుని ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా దూదేకుల సంఘ యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్ (అగ్ని) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్‌ని వారి నివాసంలో కలసి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజేశారు. షేక్ సలీమ్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్, ముత్తుకూరు మండల అధ్యక్షులు షేక్ శివ బాబు, కొడవలూరు యూత్ అధ్యక్షులు షేక్ లతీఫ్, ముత్తుకూరు మండల యూత్ అధ్యక్షులు షేక్ రఫీ, నెల్లూరు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ షేక్ ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.





# సీఎస్ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండలం పరిధి లోని బశినేనిపల్లిలో ఈ నెల 9 నుంచి ప్రారంభం కాబోతున్న జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఉదయగిరి వైఎస్సార్‌సీపి ఇంచార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, అయన సతీమణి శ్రీదేవమ్మ గురువారం విడుదల చేసారు. సీతా రామపురం మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బా రెడ్డి, ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి ప్రొద్భాలంతో తనయుడు చింతంరెడ్డి లోకేష్ రెడ్డి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లోకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గం యువత కోరిక మేరకు టోర్నమెంట్ నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్ విజేత కు 50 వేలు రన్నరప్ జట్టుకు 30 వేలు అందించనున్న ట్లు పేర్కొన్నారు.క్రీడ లను ఎల్లవేళలా ప్రోత్సహం ఇస్తూ యువతలో మానసిక, శారీక ఉత్సహం పెంపొందిస్తామన్నారు. ఉదయగిరి నియోజక వర్గం యువత, నెల్లూరు జిల్లా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్ విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్య క్షులు బసిరెడ్డి కృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంగం అధ్యక్షులు చప్పిడి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపి కల్లూరి జనార్దన్ రెడ్డి, బాలయపల్లి సర్పంచ్ కల్లూరి వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ బసిరెడ్డి రమాదేవి, చింతం రెడ్డి శ్రీనువాసులు రెడ్డి, అబ్బిరెడ్డి, శ్రీనివాసులు, భరత్ కుమార్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం హోటల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆనకట్ట సమీపంలో ఉన్న ఏపీ టూరిజం శాఖ భవనాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్రెడ్డి ఫ్యామిలీ, బార్ అండ్ రెస్టారెంట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాలకు ధీటుగా మెట్టప్రాంతమైన ఉదయగిరిలో టూరిజం శాఖ భవనాల్లో హోటళ్లను ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు, న్యాయవాది షరీఫ్, నిర్వాహకుడు వెంగళరెడ్డి, తులసీరామ్, పలువురు నాయక లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలో పలు ఆలయాలు గురువారం భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా గండిపాళెం సిద్ధేశ్వరాలయం, గంగమ్మతల్లి, లింగాలదొ నక్షేత్రం, కుర్రపల్లిగడ్డ సంగమేశ్వరాలయం, ఉదయగిరి పట్టణంలోని శ్రీపార్వతిపరమేశ్వరి, సంతానలక్ష్మి ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. అలాగే దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీవెంగమాంబ పేరంటాలమ్మ ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాదంతా సుఖసంతోషాలు, ఆయురారో గ్యాలతో జీవించాలని స్వామివారికి కాయాకర్పూరం అందచేసి మొక్కు లు తీర్చుకొన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

# మూలస్థానేశ్వరుని సన్నిధిలో ప్రదోషకాల పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసిన శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలో త్రయో దశి సందర్భంగా గురువారం శ్రీ నందీశ్వరునికి, శ్రీ స్వామివార్లకు విశేషముగా అభిషేకాలు జరిగా యి. అనంతరం చిన్న వెండి నంది వాహనంపై శ్రీ స్వామి, అమ్మవార్ల ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లు, శ్రీ నందీశ్వరుని దర్శనార్థం కొరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలు సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# నేటి నుంచి చెన్నైకు సూపర్ లగ్జరీ సర్వీసు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ డిపో నుంచి ప్రయాణికుల సౌకర్యార్థం శుక్రవారం నుంచి చెన్నైకు సూపర్ లగ్జరీ సర్వీసు నడపనున్నట్లు డిపో మేనేజర్ రమేశ్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సర్వీసు ప్రతిరోజు రాత్రి 9 గంటలకు బయలుదేరి నందిపాడు, ఆత్మకూరు, బుచ్చి, నెల్లూరు, నాయుడపేట, తడ మీదుగా చెన్నైకి ఉదయం 4 గంటలకు చేరుతుందన్నారు. మరలా చెన్నైలో ఉదయం 10.30 గంటలకు బయలు దేరి సాయంత్రం 5 గంటలకు ఉదయగిరి చేరుతుందన్నారు. కావున ప్రయా ణికులు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వడ్లమూడపల్లి గ్రామానికి చెందిన రాయవరపు వెంకటమ్మ (85) నెల్లూరులో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. వివరాల మేరకు.. గతనెల 23న వెంకటమ్మ తన నివాసంలో పొయ్యిపై నీరు కాచుకుంటుండగా.. ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఆమె కుమారుడు నెల్లూరు తరలించాడు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ భూమి కబ్జా..





*(మొదటి పేజీ తరువాయి)*

కొనుగోలుదారులు వెనుదిరిగి వెళ్లినట్లు తెలిసింది. ఈ ఘట నపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా చేయడమే కాకుండా, రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన బోర్డును పీకేసిన అక్ర మదారుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# పులి సంచారం.. భయాందోళనలో జనం

*(మొదటి పేజీ తరువాయి)*



తెలిపారు. అటవీ ప్రాంతంలో కణుతులు, చ క్కల దుప్పలు, ఆవులు అధికంగా ఉండడంతో పులి వాటిని ఆహారంగా తీసుకుం టూ ఇక్కడ సంచరిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పులి సంచరిం చిన ప్రాంతాల్లో ఆటవీ శాఖాధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలను పరిశీలించేందుకు మరోవారం రోజులు సమయం పట్టను న్నట్లు సమాచారం. అయితే అటవీ శాఖ సిబ్బంది ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ప్రతిరోజు పులి సంచరించిన అనవాళ్లు ఏమై నా ఉన్నాయా అని పరిశీలన చేస్తోంది. ఏదీఏమైనా గత పది రోజులుగా ఉదయగిరి అడవుల్లో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది.

# రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన మంత్రి ఆనం

*(మొదటి పేజీ తరువాయి)*

కల్పించనున్నామని డీటీసీ చందర్ పేర్కొన్నారు. కార్యక్ర మంలో రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి మదాని, అధికారులు బాలమురళీ, రఫీ, పూర్ణచంద్రరావు, మల్లికార్జున్‌రెడ్డి, ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో కొత్త ఏడాదికి శ్రీకారం చుట్టిన సోమిరెడ్డి



*(మొదటి పేజీ తరువాయి)*

సుమారు 35 మంది ఆశ్రయం పొందుతున్నారని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా వారికి దుప్పట్లు, కేకులు, చాక్లెట్లు అందజేశామని, రేపు టవల్స్ కూడా పంపిణీ చేస్తామని వెల్లడించారు. కొత్త ఏడాదిలో అందరికీ శుభఫలితాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రావూరి రాధాకృష్ణ నాయుడు, సర్వేపల్లి రిజర్వాయర్ కెనాల్ చైర్మన్ నాగార్జున రెడ్డి, మండల అధ్యక్షుడు రాధాకృష్ణ రెడ్డి, టీడీపీ నాయకుడు సండే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

## ప్రధానోపాధ్యాయులు అంకిరెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా నైపుణ్యం కలిగి ఉండాలని వింజమూరు సరస్వతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొలు అంకిరెడ్డి కోరారు. గురువారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రన్నింగ్ రేస్ లాంగ్ జంప్ షాట్ పుట్ త్రో బాల్ కబాడీ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో విజేతలైన విద్యార్థులకు విలువైన బహుమతులను మెడల్స్ నుఅందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అంకిరెడ్డి ఆర్.వెంకటే శ్వర్‌రెడ్డి యు.వెంకటరెడ్డిలు మాట్లాడుతూ.. విద్యార్థులకు మొదటి నుండి క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని తెలిపారు. చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని తెలియజేశారు. క్రమశిక్షణయుతంగా తర్ఫీదు తీసుకుంటే నేర్పరితనాన్ని పొందవచ్చు అన్నారు ఏ పనైనా సాధించాలంటే ఒక సంకల్పం కృషి పట్టుదల ఆత్మవిశ్వాసం ఉండాలని తెలిపారు. అప్పుడే అనుకున్న పనులు సాధిస్తామన్నారు. చిన్నారులు భగవంతునితో సమానమని అలాంటి పిల్లలు ఈ వయసు నుండే మంచి క్రమశిక్షణ అలవర్చుకొని ఉత్తమ విద్యార్థులుగా ఉండాలని తెలిపారు. ఈ నూతన సంవత్సరం మీ అందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని మీకు మంచి భవిష్యత్తు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం డి.శ్రీనివాసులు, శ్రీనివాసులు, జానీ, బాబా, జయరామిరెడ్డి, భాను, రాధా, మమత, నాగలక్ష్మి, తేజస్విని, వై.శ్రావణి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# శంకవరం గ్రామంలో నూతన సంవత్సర వేడుకలు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం శంఖవరంలో గురువారం నూతన సంవత్సర పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు భూమిరెడ్డి నరసింహా రెడ్డి ఉపాధ్యక్షులు మల్లె అశోక్‌ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలుగు దేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి మాజీ మండల కన్వీనర్ గొంగటిరఘునాథరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేకలు కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని కోరుకున్నారు. గత సంవత్సరంలో చేసిన పొరపాట్లను గుర్తించి నూతన సంవత్సరంలో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకొని మన జీవితాలను విజయ పథంలో పయనించే విధంగా చేసుకోవాలన్నారు. ఈ సంవత్సరం అందరికీ సుఖశాంతులు కలిగించాలని ఆకాంక్షించారు. అనంతరం నర్సారెడ్డి రఘునాథరెడ్డిలను శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతల బోయిన సిసింద్రీ ఉప్పు వెంకట్ బత్తుల ఆనంద్ తదితరులు ఉన్నారు.

# మెంటా బాబును పరామర్శించిన చెన్ను సోదరులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు టీడీపీ సీనియర్ నాయకులు మెంటా వెంకటరత్నం (ఎంవీఆర్ బాబు)ను పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తిరుపాల్‌రెడ్డి, మండలం టీడీపీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి తదితరులు పరామర్శించడం జరిగిందని గురువారం మండల టీడీపీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు మెంటా బాబు ఇటీవల రోడ్డు ప్రమాదం గురై చికిత్స అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు ఆయనను పరామర్శించడం జరిగింది. టీడీపీ సీనియర్ నాయకులు మెంటా బాబు త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యంతో కొలుకొని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు చెన్ను సోదరులు తెలిపారు. ఎంవీఆర్ బాబును పరామర్శించిన వారిలో 7వవార్డు సభ్యురాలు ఆసిఫా, అకిల వలన సర్పంచ్ చెన్ను పెంచలరెడ్డి, జనసేన పార్టీ మహిళ నాయకురాలు కొండాపురం కస్తూరి, మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, పార్టీ నాయకులు భాస్కర్, గోవర్ధన్ రెడ్డి, సికిందర్, అహ్మద్, రాజా ఉన్నారు.



## కలెక్టర్‌ని కలిసిన వైఎస్ఆర్టిపి నాయకులు

**కావలి, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా వైయస్సార్ టిపి నాయకులు గురువారం నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్ శుక్ల కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైఎస్ఆర్టిపి డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్టిపి జిల్లా అధ్యక్షులు బి.శివ శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్కే మునీర్ జాన్, రాష్ట్ర నాయకులు బి.రఘురాంరెడ్డి, కే.వాసు, మెట్టుకూరు సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు భాస్కర్ నాయుడు, నజీమ్, ఉమామహేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అధ్యక్షుడు మెట్టాకు ఆత్మీయ సన్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డికి గురువారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు, పంటపాలెం గ్రామ సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు తాళ్లపూడిలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ సన్మాన కార్యక్రమాన్ని చేశారు. నూతన సంవత్సరంలో రాజకీయ రంగంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ కాపరి బాలస్వామి సేవలు మరువలేని



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని విరువూరు తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో 40 సంవత్సరాలుగా సంఘ కాపరి గుబిలి బాలస్వామి చేసిన సేవలు మరువలేనివని సంఘస్తులు కొనియాడారు. నూతన సంవత్సరం సందరరేగా ఆయనకు గ్రామస్తులు సాలువతో సత్కరించి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ కాపరి బాలస్వామి మాట్లాడుతూ.. పిల్లలు చిన్న వయసులో విద్యతోపాటు క్రమశిక్షణతో కూడినటువంటి నడవడికను కొనసాగించాలి. భక్తి భావన తో గెలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ ట్రెజరీ గుబిలి యేసు రత్నం, సెక్రటరీ లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాకు శుభాకాంక్షలు : వైసిపీ నాయకులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం వైసిపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొండా రాజగోపాలరెడ్డిను మండల వైసిపీ నాయకులు కార్యకర్తలు ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువతోసత్కరించి, పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు సలీం, వెంకటశ్వరరెడ్డి, గౌసేమొహిద్దీన్, తిరుపతి రెడ్డి, దారపనేని చెన్నయ్య, నారపరెడ్డి, అక్కి భాస్కరరెడ్డి, దస్తగిరి అహమ్మద్, షాంషీర్, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి రామయ్య, రమణారెడ్డి, దిలీప్, హరి, పెంచలయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం ప్రజలందరికీ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హృదయపూర్వక నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సరికొత్త ఆనందాన్ని, విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నట్లు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో శ్రేయస్సుతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, నూతన సంవత్సరంలో చేపట్టే ప్రతి పనిలోనూ విజయం వరించాలని శుభాభినందనలు తెలియజేశారు.

# వీఎస్‌యూలో పోటీ పరీక్షల శిక్షణకు కొత్త కేంద్రం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పోటీ పరీక్షలకు సమగ్ర శిక్షణ అందించే లక్ష్యంతో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంటర్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్స్'ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. నూతన సంవత్సరం సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గది విద్యతోపాటు పోటీ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగాలు, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ కేంద్రం ద్వారా సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ లభిస్తుందని తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. నిపుణులచే శిక్షణ, స్టడీ మెటీరియల్, మాక్ టెస్టుల ద్వారా విద్యార్థుల కెరీర్ లక్ష్యాలను సాధించేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ జె.విజేత యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ ఎస్ఎస్సీ, బ్యాంకింగ్, గ్రూప్ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తుతో దారితప్పుతున్న యువత : సి.శారద



**కావలి, మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో 13 ఏళ్లకే అత్యంత వాసివికంగా జరిగిన వైద్య విద్యార్థిని బస్సులో గ్యాంగ్ రేప్ వాసవిక హింస దుర్ఘటన మరువక ముందే హర్యానాలో ఇద్దరు పిల్లలు 20 సంవత్సరాల తల్లి సోమవారం రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి వెళ్లేందుకు తను ఇద్దరు బిడ్డలతో కలిసి తల్లి బస్సు కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కొంతమంది వ్యక్తులు మారుతి సుజుకి ఎక్కువ వ్యాన్‌లో వచ్చి తాము అటువైపు వెళుతున్నామని లిఫ్ట్ ఇస్తామని వారిని నమ్మబలికి ఆమెను వ్యాన్‌లో ఎక్కించుకొని అతివేగంతోను నడుపుకుంటూ ఆమెపై గ్యాంగ్ రేప్ చేసి వేసిన దుర్ఘటన మహిళల్లోకాన్ని భయాందోళన గురిచేసింది. నూతన సంవత్సరంలో ఆరంభంలోనే ఇటువంటి అగాచాలు జరగడం అర్ధరాత్రి ఆడమనిషి అవసరం నిమిత్తం ఒంటరిగా బయటికి వెళ్లి తిరిగి క్షేమంగా ఇల్లు చేరుకున్న దేశానికి నిజంగా స్వాతంత్రం వచ్చినట్లు పెద్దలు చెప్పిన మాటలు గుర్తొస్తున్నాయి. అసలు మన దేశానికి స్వతంత్రం వచ్చిందా వస్తే ఇలాంటి అగాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైనదా అర్ధరాత్రి కాకముందే ఒక యువతకు జరిగిన ఈ అగాయి ప్రభుత్వాలకు ఒక హెచ్చరిక అని విశ్రాంతి ఉపాధ్యాయురాలు సి.శారద ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు కూడా అపరిచితులని వ్యక్తులు నమ్ముకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం అవసరమని తెలిపారు. వారిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. మహిళా రాష్ట్రపతి గల మన దేశంలో ప్రభుత్వాలు మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని మరల ఇలాంటివి జరగకుండా అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రతిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని నడిమూరు సందుగల శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలు అంకిరెడ్డి సూచనల మేరకు విద్యార్థిని విద్యార్థులు ఏ తరగతికి ఆ తరగతి వారు నూతన సంవత్సర కేకులను తెప్పించుకొని కట్ చేసి ఆ తరగతి విద్యార్థులు పంచుకున్నారు. ఆనంద ఉత్సవాలతో కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అలాగే పాఠశాల యాజమాన్యం కేకు కట్ చేసి ఉపాధ్యాయ బృందానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో విద్యార్థులు చక్కని ప్రవర్తన కలిగి ఉత్తమంగా ఉండాలని తెలిపారు. అదే విధంగా విద్యార్థులందరూ చక్కగా చదివి సంవత్సరాంత పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా సంకల్పం బలంగా ఉండి అందుకు తగిన విధంగా కృషి చేసినట్లయితే విజయం మీ సొంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం డి.శ్రీనివాసులు, శ్రీనివాసులు, జానీ, బాబా, జయరామిరెడ్డి, భాను, రాధా, మమత, నాగలక్ష్మి, తేజస్విని, వై.శ్రావణి ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# వైద్యశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని మాశిలామణి వైద్యశాల నందు గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి మాశిలామణి సందర్భంగా మాట్లాడుతూ.. నూతన సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గడచిన సంవత్సరంలో చేసిన లోటుపాట్లను ప్రస్తుత సంవత్సరం అన్నిటినీ అధిగమించి విజయపథాన పయనించాలన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యంతో పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని రాజకీయ నేతలు ఉపాధ్యాయ సంఘాలు ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సర కేకను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉపాధ్యాయులు వైద్యశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని 26వ వార్డుకు సంబంధించిన సచివాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకొని 26వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు బూడిద పురుషోత్తం యాదవ్‌ను వార్డు సచివాలయం కార్యదర్శులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పరుచూరి శీనయ్య, వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు సయ్యద్ అబ్దుల్. జబ్బర్, తేజస్విని, ప్రశాంతి, సచివాలయం కార్యదర్శులు కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కష్టపడినందుకు ఉత్తమ కార్యకర్త అవార్డు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలంగా పనిచేసి సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పార్టీ అధిష్ఠానం గుర్తిస్తూ పార్టీ సీనియర్ కార్యకర్త శంకర్‌కు ఉత్తమ కార్యకర్త అవార్డును అందజేసింది. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి చేతులమీదుగా అవార్డును స్వీకరించినట్లు ఉత్తమ కార్యకర్త గురువారం తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.

## పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా కావలి బ్యాంక్ ఆఫ్ ఇండియా జనతాపేట బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్.ప్రియాంక అసిస్టెంట్ మేనేజర్ వేమరాజు ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారు మాట్లాడుతూ.. పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. తీసుకునే స్థాయి నుంచి ఇచ్చే స్థాయికి చేరుకోవాలంటే చదివే ప్రధాన ఆయుధము లక్ష్యమని తెలిపారు. సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు సీనియర్ మేనేజర్ ప్రియాంకను ఘనంగా సత్కరించారు. అనంతరం మేనేజర్‌కి నూతన సమస్త శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులతో పాటు సమస్త వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర కూడా పాల్గొన్నారు.

## డాక్టర్ వెంకారెడ్డిని సత్కరించిన సభ్యులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక క్రిస్టియన్ పేట మూడు లైన్లు ప్రజా వైద్యులు డాక్టర్ వృత్తిలో సుదీర్ఘంగా ప్రజలకు సేవలు అందించిన డాక్టర్ వెంకారెడ్డి 83వ జన్మదిన వేడుకలు వారి గృహంలో ఘనంగా జరిగాయి. నూతన సంవత్సరం జన్మదిన వేడుకలు ఒకేసారి రావడంతో నిండు నూరేళ్లు ఇంకా ఆయుష్ కాలాన్ని దేవుడు ఇవ్వాలని వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జయ ప్రతాపరెడ్డి, నవీద్, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నున్న మురళీ, బిసి భవన్ నాయకులు వరప్రసాద్ పాల్గొన్నారు.

# ఇన్‌చార్జ్ మేయర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని జేమ్స్ గార్డెన్ ప్రాంతంలో ఉన్న ఇన్‌చార్జ్ మేయర్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మేయర్ పి.రూప్ కుమార్ యాదవ్‌కు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి అనంతరం శాలువాతో సత్కరించి వారి అభిమానాన్ని చాటుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ప్రజలందరికీ 2026 నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఆ భగవంతుని దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆ భగవంతుని చల్లని చూపు, దయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రం మరింతగా ముందడుగు వేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. రాష్ట్ర మున్సి పల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఇతర ఎమ్మెల్యే సమిష్టి కృషితో నెల్లూరు జిల్లా అభివృద్ధి వైపు దూసుకుపోవాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఈ సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు. మరోసారి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

# కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆధ్వర్యంలో కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కమిషనర్‌ను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. నిరుపయోగమైన పూల బొకేలు, శాలువాలు, పూలదండలకు బదులుగా విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు, టవళ్ళు అందజేయాలని ముందస్తుగా కమిషనర్ ఇచ్చిన సూచనల మేరకు వసతి గృహాల విద్యార్థుల కోసం అధికారులు కమిషనర్‌కు వాటిని బహుకరించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలలో భాగంగా అందరి సమక్షంలో కేక్ కట్ చేసి అధికారులు, సిబ్బందికి కమిషనర్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈలు రహమత్ జానీ, శేషగిరి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, సూపరింటెండెంట్ నరేంద్ర, మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పరుచూరి శీనయ్య, మేనేజర్ రాజేశ్వరి, డీఈ, ఏఈలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలలో నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నారాయణ వైద్య విద్యాసంస్థలలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్, రాష్ట్ర మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మంత్రి నారాయణ విచ్చేశారు. ఉద్యోగులతో కలసి కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణ వైద్య విద్యా సంస్థలు 1999లో ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు సాధించిన పురోగతి గురించి వివరించారు. నారాయణ వైద్య విద్యా సంస్థల ద్వారా ఉత్తమ వైద్యులను, నర్సులను దేశానికి అందివ్వాలని ఆయన కోరారు. నారాయణ వైద్య విద్యా సంస్థలలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పనిచేస్తున్న వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన పొంగూరు రమాదేవి మాట్లాడుతూ.. నారాయణ విద్యా సంస్థలలో పనిచేసే ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నందునే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలను అందిస్తామన్నారు. అనంతరం అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ వైద్య విద్యా సంస్థల డీన్ డాక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. నారాయణ మెడికల్ కళాశాలలో అవలంబిస్తున్న విద్యా ప్రమాణాలు, వసతులు, యూనివర్శిటీ స్థాయిలో సాధిస్తున్న ఫలితాల గురించి వివరించారు. ఇందుకు సహకరిస్తున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అలాగే సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారాయణ వైద్య విద్యా సంస్థల కో-ఆర్డినేటర్ డాక్టర్ బిజురవీంధ్రన్ మాట్లాడుతూ.. యాజమాన్యం సహకారంతో త్వరలోనే క్యాన్సర్ హాస్పిటల్ను ప్రారంభిస్తామని, అలాగే రోబోటిక్ సర్జరీ సేవలను కూడా నెల్లూరు ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వకుమార్, నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.హరీష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనజకుమారి, ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకర్, ఏజీఎం ఏసీ శేఖర్ రెడ్డి, వైద్యులు, నాన్-టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రాకు శుభాకాంక్షలు : టీడీపీ నాయకులు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్‌ను మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గురువారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతోక సత్కరించి, పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, జడ్పిటిసి నాగేంద్ర, సొసైటీ డైరెక్టర్ మానం కొండలరావు, నాదెళ్ల రాజా, వైస్ ఎంపీపీ మధు, పేరం సుధాకర్ రెడ్డి, పాలకొల్లు భాస్కర్ రెడ్డి, మాలెం హజరత్ రెడ్డి, గంగవరపు పుల్లయ్య, శివరామయ్య, పందిటి శ్రీనివాసులు, చక్క మాధవరావు, సంధి రెడ్డి సురేంద్ర, పోద మాధవ, తెల్ల గొర్ల వెంకటయ్య, ఆరేకొండ వెంకటరత్నం, ఎస్సీ సెల్ అధ్యక్షులు లాభాన్, కొనిగిపోగు వెంగయ్య, నందిపాటి ఆరోను, నూతలపాటి వెంకటనారాయణ, జానీ, పిడుగు బాలచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ ఎస్ఈగా రహమత్ జానీ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ సూపరింటెడింగ్ ఇంజనీర్‌గా ఎస్‌కె రహమత్ జానిను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరపాలక సంస్థ ఎస్ఈగా ఉన్న రామ మోహన్ రావును విజయవాడలోని ఎడిసిఎల్ కు డిప్టేషన్‌పై బదిలీ చేశారు. నగరపాలక సంస్థలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉన్న రహమత్ జానికి రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించి నెల్లూరు నగరపాలక సంస్థ సూపరింటెడింగ్ ఇంజనీర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఇంజనీరింగ్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు.

## అధికారంలోకి వస్తాం..



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేసింది. గురువారం తాళ్లపూడిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి నివాస గృహం నందు నూతన సంవత్సర వేడుకల కార్యక్రమాలు నిర్వహించి ఆయన కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడారు. ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కార్యకర్తలు నిలబడి ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుగుణ, సర్పంచులు ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీదను కలిసిన బొంత శ్రీనివాసులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు బొంత శ్రీనివాస్ యాదవ్ గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అయిన బీద రవిచంద్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి బుకింగ్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కావలి రాజకీయ పరిస్థితులు గురించి కాసేపు మాట్లాడుకున్నట్లు సమాచారం.

# కోటి ఆశలతో కొత్తసంవత్సరానికి స్వాగతం

● వాడవాడలా వేడుకలు ● పరస్పర శుభాకాంక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో గురువారం అన్నివర్గాల ప్రజలు కోటి ఆశలతో కొత్తసంవత్సరానికి స్వాగతం పలికారు. అందులోభాగంగా యువత అర్ధరాత్రి 12గంటల సమయంలో కేరింతలతో పెద్దఎత్తున బాణా సంచా కాల్చి నూతన 2026 ఆంగ్లసంవత్సరానికి స్వాగతం పలికారు. ఉదయం అన్ని ఇళ్లముంగిట రంగురంగుల రంగవల్లులను నూతన సంవత్సరానికి స్వాగతం, నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ తీర్చిదిద్దారు. ఈ నూతన సంవత్సర వేడుకలకోసం రెండు రోజుల ముందునుండే ఫసలరుకుల దకాణాలు, స్వీట్‌షాపులు, బేకరీలు, పూలదుకాణాల వద్ద జనాలు కిటకిటలాడుతూ కన్పించారు. బుధవారం అర్ధరాత్రి వరకు యువతీ యువకులు, వయోజనులు, విద్యార్థినీ, విద్యార్థులు దుకాణాల వద్ద పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, కేక్‌లు, స్వీట్లు కొనుగోలు చేస్తూనే కన్పించారు. ప్రాత:కాలం నుండే అందరూ ఈ వేడుకలకు సమాయత్తమయ్యారు. జనవరి1 అనేది ఆంగ్లసంవత్సరాది అయినా అందరూ అలవాటుపడి ఈనూతన సంవత్సరం నాడే వేడుకలకు అలవాటు పట్టారు. రాజకీయపార్టీల కార్యాలయాల్లో, నాయకుల ఇళ్ళ వద్ద, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో జనాలు కోలాహలంగా కన్పించారు. ఉద్యోగులు తదితరులు తమతమ ఉన్నతాధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపి వారిని శాలువాలు, పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో సన్మానించి స్వీట్లు, కేకులు, పండ్లు, డైరీలు, క్యాలెండర్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడి కార్యక్రమాలు పూర్తయ్యాక అధికారులు తమతమ ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు తెలిపేందుకు నెల్లూరుకు తరలివెళ్ళారు. రాజకీయ నాయకుల ఇళ్ళ వద్ద తమ పార్టీల నాయకులు, కార్యకర్తలతో సందడేసందడిగా కన్పించింది. వారంతా నాయకులను సన్మానించి పండ్లు, స్వీట్లు, కేకులు తదితరాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలుగుదేశం నాయకులుంతా రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు నెల్లూరుకు తరలివెళ్ళగా అధికారులు కూడా మంత్రికి శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివెళ్ళారు. ఈనూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని, అందరికి మేలు జరగాలని, అన్నీ సంక్షేమఫలాలు అందాలని, ఆర్థికాభివృద్ధి చెందాలని, అన్నిప్రాంతాలు అభివృద్ధి చెందాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు యువతకు లభించాలని, అంరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడంతోపాటు అందరూ పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎక్కడ చూసినా కుల, మత, వర్గ విబేధాలు కానీ, వయోబేధం కానీ లేకుండా ఒకరికొకరు కరచాలనం చేసుకుంటూ ఉదయం నుండి సాయంత్రం వరకు శుభాకాంక్షలు చెప్పుకుంటూనే కన్పించారు. ఈవేడుకలసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండేలా స్థానిక డిఎస్‌పి కె.వేణుగోపాల్ పర్యవేక్షణలో సీఐ జి.గంగాధర్, ఎస్ఐలు షేక్ జిలానీ, ఎస్.సాయిప్రసాద్ తమ సిబ్బందితో పర్యవేక్షించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి, వైసిపి, సిపిఎం పార్టీల నాయకులకు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో, రాజకీయపార్టీల నేతల ఇళ్ళ వద్ద ఈనూతన సంవత్సర వేడుకల కోలాహలం సందడేసందడిగా కన్పించింది.

# ఆపస్ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) నూతన సంవత్సర వేడుకలను వినూత్నంగా నిర్వహించారు. ఆపస్ రూపొందించిన క్యాలెండర్లు, డైరీలు, రాష్ట్ర క్యాలెండర్లు, ఉపాధ్యాయులకు అన్ని వివరాలతో కూడిన బుల్‌లెట్స్ తదితరాలను గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షల కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ఆవిష్కరింపజేసి వారికి అందజేసి వినూత్నంగా వేడుకలను జరుపుకున్నారు. ఆపస్ జిల్లా ప్రధానకార్యదర్శి పట్నం అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా, మండల స్థాయి నాయకులు అధికారులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులందరికీ వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తాము రూపొందించిన క్యాలెండర్లు, డైరీలు, బుక్‌లెట్‌లు తదితరాలతోపాటు స్వీట్‌బాక్సులను కూడా అందజేశారు. ఆర్డీవో పావని, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, తహశిల్దారు పి.పద్మజా కుమారి, ఎంయివోలు సి.హెచ్,అనంతలక్ష్మి, చలపతి తదితరులను, జర్నలిస్టులను కలిసి తమ మెటీరియల్‌ను ఆవిష్కరింపజేసి వారికి అందజేసి వారిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమాల్లో ఆపస్ జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రారెడ్డి మాతృమూర్తి ఉత్తరక్రియల్లో ప్రముఖులు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ ఉత్తరక్రియలు గురువారం నిర్వహించగా పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు హాజరయ్యారు. ఇటీవల లక్ష్మమ్మ మృతిచెందడం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించడం తెల్సిందే. కాగా గురువారం స్థానిక నాగేంద్రపురంలోని వారి స్వగృహంలో లక్ష్మమ్మ ఉత్తరక్రియలను ఆయన కుమారుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రలు పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, ఆరవేడు మాజీ సర్పంచ్, మాజా ఎంపిటిసి మెంబర్ గోగిరెడ్డి పెంచలరెడ్డి, బిజెపికి చెందిన నాయకుడు దుర్గా చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీపునుశిలసరశింహస్వామి ఆలయ ఫెస్టివల్‌కమిటీ మెంబర్ కిన్నర నరశింహరావు, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ మెంబర్ మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, తదితరులు లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఉత్తర క్రియల్లో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చల్లా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మండల రైతాంగానికి ప్రజానీకానికి అధికారులకు నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో అందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రైతాంగం కళ్ళనిండా వెలుగులు నింపేలా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని సమృద్ధిగా పంటలు పండి ఆనంద ఉత్సాహాలతో వెలసిల్లాలని కోరుకున్నారు.

## డాక్టర్ చిల్లూరు ఇంట నూతన సంవత్సర వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని వైసిపినేత, మాజీ జెడ్పిటిసి మెంబర్, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ఇంట గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా ఆనందోత్సాహాలమధ్య నిర్వహించారు. వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు డాక్టర్ ఆదిశేషయ్యను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. పండ్లు, స్వీట్‌బాక్సులు, కేక్‌లను ఆయనకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారందరికి డాక్టర్ ధన్యవాదాలు తెలిపారు. అందరూ ఈనూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో విలసిల్లాలని వారు ఆకాంక్షించారు.

## సీనియర్ జర్నలిస్ట్ చిట్టెంకు పితృవియోగం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో సీనియర్ జర్నలిస్ట్, ఏపియుడబ్ల్యుజె మాజీ జిల్లా సంయుక్తకార్యదర్శి చిట్టెం శ్రీనివాసులు తండ్రి చిట్టెం సుబ్బయ్య (75) గురువారం ఉదయం మృతి చెందాడు. ఆయన వారంరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విజయవాడలోని హాస్పిటల్‌కు చికిత్సకై తరలించారు. గురువారం ఉదయం ఆయన గుండె పోటుకు గురై మృతిచెందాడు. అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన మర్రిపాడు మండలం డి.సి.పల్లిలో శుక్రవారం ఉదయం నిర్వహించనున్నారు. శ్రీనివాసులు తండ్రి మృతి సమాచారం తెలియగానే వివిద పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఈప్రాంత జర్నలిస్టులు సుబ్బయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించి శ్రీనివాసులుకు, ఇతర కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. శోకంతో ఉన్న కుటుంబసభ్యులను ఓదార్చారు.

## డాక్టర్ ప్రభాకర్ నాయుడిని కలిసిన ఎస్.బాబురావు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ప్రజా వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడుని గురువారం నూతన సంవత్సరం సందర్భంగా వారి గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్.ఎస్. బాబురావు. అనంతరం సత్కరించి పూలమాలలు వేసి ఘనంగా అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గం లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పేద ప్రజల పట్ల ఎంతో గౌరవంతో నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో ఆపరేషన్లు చేసి ప్రజల మనలను పొందిన వ్యక్తి డాక్టర్ ప్రభాకర్నాయుడని తెలిపారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్ గా పనిచేసి రాజకీయంగా కావలి పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అని తెలిపారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ ఎస్. బాబురావు నేను వైద్యం ప్రారంభించిన అంటే 1980 సంవత్సరం నుంచి చిరకాల మిత్రుడని వారి తల్లి కూడా వారి గృహానికి వెళ్లి వైద్యం చేసినట్లు తెలిపారు. అలాగే కావలి పట్టణ ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు,డాక్టర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. మధు పాల్గొన్నారు.

# ఆనం దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని చింతా రెడ్డిపాలెం నందు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మకి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు బండ్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ ప్రధాన కార్యదర్శి తోడేటి పుల్లయ్య, ఎస్సీ సెల్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఉసిరిపాటి విష్ణు, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి అనుకు వెంకటేష్, విద్యార్థి విభాగ గ్రామ అధ్యక్షుడు కండే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా పవర్ యూత్ స్వఛరేద సేవా సొసైటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని బుజబుజ నెల్లూరు వద్ద ఉన్న చిల్డ్రన్స్ హెూమ్ పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అనంతరం పిల్లలతో కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు, అధ్యక్షులు వెంకట సూర్య, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, ట్రెజరర్ శ్రీకాంత్, సభ్యులు ధనలక్ష్మి, సురేష్, అభిలాష్, శ్రీనివాసులు, కొండ రెడ్డి, కిషోర్, సతీష్, మనోజ్ పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గురువారం నూతన సంవత్సర వేడుకలను ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావుతో కలిసి ఇన్‌చార్జ్ ఎంపీపీ ఆనంగి రమణయ్య జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేకులను కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. ఈ నూతన సంవత్సరంలో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అనంతరం బాలకృష్ణారెడ్డిని ఆనంగి రమణయ్యను ఎంపీడీవోను తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు : చెన్ను సోదరులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం 2026 సందర్భంగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణకు పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తిరుపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి గురువారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి దుశాలువా కప్పి ఘనంగా సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చెన్ను సోదరులను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినవారిలో టీడీపీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి మధురెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

## సాయిబాబా గ్రామోత్సవం, పల్లకి సేవ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలో సముద్ర తీర ప్రాంతానికి వెళ్లే రోడ్డు మార్గంలో వెలసి ఉన్న షిరిడి సాయిబాబా గ్రామోత్సవాన్ని ఆలయ ధర్మకర్త మండలి బృందం ఘనంగా నిర్వహించింది. నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా గురువారం ఈ కార్యక్రమాన్ని చేశారు. సాయిబాబాకు పాలాభిషేకంతో పాటు వస్త్రాలంకరణ, అష్టోత్తర నామావళి కార్యక్రమాలు జరిగాయి. ప్రత్యేక పుష్పాలంకరణతో గ్రామంలో సాయిబాబాను గ్రామోత్సవంగా ఊరేగించారు. అదేవిధంగా సాయంత్రం ఆలయంలో పల్లకి సేవ చేశారు. సాయిబాబా భక్తులు నైవేద్యాలు ఇచ్చి తీర్థ ప్రసాదాలు పొందారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోలాహలంగా సోమిరెడ్డి కార్యాలయం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా గురువారం నెల్లూరు వేదాయపాలెంలోని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయం నాయకులు, కార్యకర్తలతో కోలాహలంగా మారింది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, సోమిరెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమిరెడ్డిని కలిసే అధికారులు, నాయకులతో ఆయన కార్యాలయం సందడిగా మారింది. పొదలకూరు నుంచి పిఎసిఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అక్కెం సుధాకర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు యత్తపు వెంకటరెడ్డి, పార్లపల్లి ఉపసర్పంచ్ అన్నలూరు చెన్న కృష్ణమనాయుడు, కోటంరెడ్డి సాయిరెడ్డిలు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ఆయనకు అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు.

## జేసీకి శుభాకాంక్షలు తెలిపిన పలువురు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** నూతన ఆంగ్ల సంవత్సరం 2026 సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కు జిల్లా ఆదివాసి సంక్షేమ సంఘం నాయకులు సభ్యులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సంఘం సభ్యులు జేసీ ఛాంబర్ లో కలిసి ఆయనను కలిసి పుష్పగుచ్ఛ అందించి చాలువతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రాపూరు మండల ఆదివాసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపి గురువారం ప్రకటనలో తెలిపారు. అనంతరం మండలంలోని గిరిజనలు ఎదుర్కొంటున్న వారి సమస్యలను జేసీ దృష్టికి తీసుకురావడం జరిగిందని అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం హర్షనీయమని ఆదివాసి సంఘం నాయకులు, సభ్యులు ప్రకటనలో పేర్కొన్నారు.

## గిరిధర్ రెడ్డికి శుభాకాంక్షలు : టీడీపీ నేత



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నూతన ఏడాది సందర్భంగా కెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ నిర్వాహకులు, టిడిపి నాయకులు వేలూరు కళ్యాణ్‌రెడ్డి గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా సిహెచ్ భరత్ రెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా నూతన జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్ భరత్‌రెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీ ధర్ రెడ్డి నియమించడం జరిగింది ఈ సందరరేగా బీజేవైఎం నూతన జిల్లా అధ్యక్షులు సిహెచ్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా తన ఎన్నుకున్నందుకు పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీధర్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ యువత కోసం చేస్తున్నటువంటి అనేక రకమైన కార్యక్రమాలను గ్రామస్థాయికి చేర్చడంలో యువమోర్చా ముందుంటుందని తెలిపారు అదేవిధంగా జిల్లాలో ఉన్న యువతను అందరిని కూడా సంఘటితం చేసి మేడిన్ ఇండియా మేకింగ్ ఇండియా స్కిల్ ఇండియా లాంటి కార్యక్రమాలలో మరింత భాగస్వామ్యం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి :ఎంపీడీఓ

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 2:00 గంటల వరకు సైదాపూరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క సదవకాశం ఉపయోగించుకొని అర్జీలు వినతి పత్రాలతో పాటు ఆధార్ కార్డు జతపరిచి ప్రస్తుతం వాడుతున్నటువంటి ఫోన్ నెంబర్ను పొందుపరచాలని ఇవ్వాలని తెలుపుతూ అదేవిధంగా మధ్యాహ్నం మూడు గంటలకు జోగుపల్లి గ్రామం నందు పట్టాదారు పుస్తకాలు పంపిణీ జరుగుతోందని, ఈ కార్యక్రమాన్ని అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో ఎంవి మోహన్ రెడ్డి తెలిపారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు న్యూ ఇయర్ సందర్భంగా వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మన్నారుపు రవికుమార్ యాదవ్, మండల నాయకులు శంకర్‌రెడ్డి, కుంచం మణి శ్రీనివాసులు రాజు, యోగి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లారపు పెంచలయ్య, కుంచం ఈశ్వరయ్య ఇతరులు పాల్గొన్నారు.

# రేపటి తరం భవిత కోసమే నేటి మా పోరాటలు

## కామ్రేడ్ అరెగల సాయి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సీపీఐ శత జయంతి ఉత్సవాల సందరరేగా నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ పంచాయతీ పరిధి లోని మొగళ్ళపాలెం నందు సిపిఐ సీనియర్ నాయకులు పముజుల దశరధరామయ్య ఎ్రర జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సంద ర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూ.. సిపిఐ శతజయంతి ఉత్సవాలలో భాగంగా గ్రామ గ్రామాలలో సిపిఐ జెండా ఆవిష్కరణ చేస్తున్న సందరరేగా, ఈ(2026) నూతన సంవత్సరం రోజున, మొగుళ్ళపాలెం గ్రామంలో ఎ్రరజెండా ఆవిష్కరణకు కృషిచేసిన మొగుళ్ళపాలెం గ్రామ శాఖకు విప్లవాభివంద నాలు తెలియజేశారు. అదేవిధంగా (2026 జనవరి 18 ఖమ్మంలో సిపిఐ శతజయంతి ఉత్స వాలలో) జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభకు నెల్లూరు రూరల్ నుంచి అత్యధిక సంఖ్యలో జన సమీకరణకు శాఖ సభ్యులు అందరు కృషి చేయా లన్నారు. అనంతరం పముజుల దశరధ రామయ్య మాట్లాడుతూ.. ఈ గ్రామంలో కీలు కుప్ప దశరధ రామయ్య, బిరుదోలు చిన్న పెంచ లయ్య, కీలుకుప్ప వెంకయ్య, బిరుదోలు చిన్న పెంచలయ్య, ఏసుపోగు నాగయ్య తదితర కామ్రేడ్స్ ఇప్పుడు మనతో లేకపోయినా ప్రజల కోసం ఎ్రర జెండా పట్టుకొని వాళ్లు పోరాడిన పటిమ చాలా గొప్పది అన్నారు. ఆ రోజుల్లో మాతో కలిసి ఈ గ్రామంలో భూమిలేని పేదల కోసం ప్రభుత్వంతో పోరాడి ప్రతి ఒక్కరికి భూమిని పంచడమే కాకుండా వారికి పట్టాలు కూడా ఇప్పించడం జరిగింది. ప్రస్తుతం మొగుళ్ళ పాలెం గ్రామంలో నిర్మాణం మధ్యలో ఆగి ఉన్న స్టేడియం కోసం భూమి కావాలని అప్పటి ప్రభు త్వం ఆ భూమిని గవర్నమెంట్ తిరిగి స్వాధీన పరుచుకున్న ఆ రైతులకు నష్ట పరిహారం చెల్లించే దానికి సిపిఐ పార్టీగా మేము చాలా కృషి చేశాం కానీ స్టేడియం నిర్మాణంలో ఆలస్యం జరగటం వల్ల గతంలో అధికారంలో ఉన్న పార్టీతో మాట్లా డి ఆ భూమికి అపుడు ఎవరైతే హక్కుదారులుగా ఉన్నారో వారు తిరిగి వ్యవసాయం చేసుకునే విధంగా ప్రభుత్వం వారితో మాట్లాడి ఒప్పించడం జరిగింది. ఇన్ని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సిపిఐ పార్టీని ఇప్పటికి కూడా గ్రామ ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఉన్నారని రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. అనంతరం సిపిఐ నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి, కామ్రేడ్ అంకయ్య మాట్లాడుతూ.. ముందు ముందు గ్రామపంచాయతీ ఎన్నికలు ఉన్నాయి, గనుక ఇంటింటికి తిరిగి మన పార్టీని ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు శాఖ సభ్యులందరూ కృషి చేయాల న్నారు. అదేవిధంగా గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న పార్టీ దృష్టికి తీసుకురావాలని ఆ యొక్క సమస్యకి పరిష్కార మార్గంలో మనం ఎప్పుడు ముందుండి పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నెల్లూరు రూరల్ మండల సహాయ కార్యదర్శి ఆదినారాయణ. చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పముజుల హరి, ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి, కీలుకుప్ప రాజగోపాల్, సౌత్ మోపూర్ గ్రామ ఉప సర్పంచి నరసయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు, దండు శేష య్య, వెంకటరమణయ్య, పెంచలయ్య, మస్తాన య్య, పోలయ్య, చిన్న పెంచలయ్య పాల్గొన్నారు.

## పేదలకు అన్నదాన కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక పొదల కూరు రోడ్లో సిహెచ్ ఎన్‌కే చారిటబుల్ ట్రస్ట్ ఏడవ వార్షికోత్సవం, నూతన సంవత్సరం సందర్భంగా గురువారం పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయ వాది, నెల్లూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నక్కల నాగరాజు, స్థానిక కార్పొరేటర్ యాకసిరి వాసంతి హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా సిహెచ్ ఎన్‌కే చారిటబుల్ ట్రస్ట్ తరపున చేస్తున్న వివిధ కార్యక్రమాలను అభినందించారు. ఇదే స్ఫూర్తి తో మునుముందు కూడా అడుగులు వేయాలని తమ వంతు సహాయ సహ కారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. నూతన సంవత్సర సందరరేగా సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులు చెలమకూరి నరసింహులు కుమారి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఎన్‌కే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ నరసింహులు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా మూడు కిలోమీటర్ల పరిధిలో పేదలకు ఉచితంగా హైరర్స్‌ను అందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మా పేదలతో పాటు మధ్యతరగతి ప్రజలకు కూడా తమ సేవలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఎన్‌కే చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ ట్రెజరర్ టీ. పవన్ కిషోర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన పెంచలకోన క్షేత్రం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండ లంలోని పెంచలకోన క్షేత్రంలో 2026 నూతన సంవత్సరం సంద ర్భంగా వేకువ ఝామున 3 గం లకు తిరుప్పావై తిరుప్పాల్లాయిచ్చి పాసురములతో స్వామివారిని మేలుకొల్పడం, 3.30ని లకు ప్రత్యేక పుష్పాలంకరణ, 4.30 గంటల నుండి శ్రీస్వామివారి సర్వదర్శనం జరిగిందని అదేవిధంగా ఉదయం 10 గంటలకు స్వామి వారి కళ్యాణం ప్రారంభమైందని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ అండ్ కార్య నిర్వాహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గురువారం తెలిపారు. శ్రీస్వామివారి దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో పెంచలకోన దేవస్థానంకు విచ్చేసి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం కొరకు క్యూ లైన్ల ఏర్పాటు, మంచినీటి సరఫరా, ఉచిత ప్రసాదాలు వితరణ, అన్నదానం తదితర కార్యక్రమాలు దేవస్థానం ఉప కమిషనర్ కార్య నిర్వహణ అధికారి పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.

### పెంచలకోన దేవస్థానంకు భారీగా రాబడి

ఈ నూతన సంవత్సరం 2026 జనవరి 1వ తేదీ 2026న ఉదయం నుండి సాయంత్రం 6గం.ల వరకు టికెట్ ద్వారా వచ్చినవి శ్రీవారి కళ్యాణం ద్వారా రూ.1,5000లు శ్రీ వారి కళ్యాణ చదివింపులు ద్వారా రూ.2,087లు తలనీలాలు సమర్పణ ద్వారా రూ.66,760లు, బ్రేక్ దర్శనం ద్వారా రూ.(200) -1,08,200లు, దర్శనం ద్వారా రూ.(100) 4,27,7600, అమ్మవారి గుడి ప్రత్యేక దర్శనం ద్వారా(25 టికెట్) రూ. 62,175లు, వాహన పూజలు ద్వారా రూ.2,575లు లడ్డు, ప్రసాదం ద్వారా రూ. 4,68,525లు,పులిహోర అమ్మకాలు ద్వారా రూ.44, 760లు టికెట్ల అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం రూ.11,99,512లు, నిత్యాన్నదాన పథకంకు రూ.1,42,069లు స్వామివారి దేవస్థానమునంకు ఆదాయం రావడం జరిగినదని దేవస్థానం ఉపకమిషనర్, కార్యనిర్వహణ అధికారి పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా దేవస్థానంకు విచ్చేసిన భక్తులందరికీ దేవస్థానం ఉపకమిషనర్, కార్యనిర్వహణ అధికారి పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డిజనూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్ హిమాన్షు శుక్లను కలిసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించు కొని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ను మంత్రి క్యాంపు కార్యాల యంలో గురువారం కలుసుకొని పుష్పగుచ్ఛంతో నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలెక్టర్ బంగ్లాలో కమిషనర్ నందన్ కలుసుకొని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసి మున్సిపల్ శాఖ డైరీని అందజేశారు.

## అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసి యున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు గురువారం కొత్త సంవత్సరం మొదలు సందర్భంగా దేవస్థానం అనివెట్టి ముడపం నందు, గర్భాలయంలో, ఉవ ఆల యాల నందు ప్రత్యేక పుష్పాలం కరణ చేయుట జరిగింది. దీనికి ఉభయకర్తలుగా మాధవయ్య ఫర్నీ చర్స్, సన్స్ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. భక్తుల కొరకు ఉచిత ప్రసాదము బందీ లడ్డు వంపిణీకి ఉభయకర్తలుగా ముంగమూరు చైతన్యరెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించినారు. త్రయోదశి నందర్భంగా ప్రదోష కాల పూజ, శ్రీ సుందరేశ్వర స్వామికి, నందీశ్వరు నికి అభిషేకాలు వేదపండితులు, అర్చకులచే అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి అభిషేకాన్ని తిలకించడం జరిగింది. అనంతరం స్వామి వారి వంచామృతం, వులిహెూర ప్రసాదముగా స్వీకరించారు. ఈ కార్యక్ర మాలు ఆలయ నహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి, దేవస్థాన ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, వేదవండితులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.?

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జడ్పీ చైర్ పర్సన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, ఇంజనీరింగ్ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం యొక్క 2026 సంవత్సర క్యాలెండరును జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరు ణమ్మ తన ఛాంబర్ నందు అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనాథ్ వారితో కలసి గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఉద్యోగులకు వివిధ సేవలు అందించుటకుగాను కార్యాలయం ఏర్పాటుకు ప్రాంగణంలో ఒక గది స్థలం కేటాయించవలసినదిగా అభ్యర్థిస్తూ ఎన్. శ్రీనాథ్ వినతిపత్రంను చైర్ పర్సన్‌కు అందించారు. ఈ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్మన్ అరుణమ్మని కలిసిన వారిలో అధ్యక్షులు ఎన్.శ్రీనాథ్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, కార్యవర్గ సభ్యులు వి.కొండయ్య, టి.పరమేష్, కే.భీమ్‌రెడ్డి, ఎన్.రవి కుమార్‌రెడ్డి, ట్రెజరర్ జి.శ్రీనాథ్ ఇతర ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు ఎంపీడీవో కార్యాలయంలో నూతన సంవ త్సరం వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న, ఎంపీడీవో భవానీలు కట్ చేసి ఒకరికొకరు నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఉన్నారు.